# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శుక్రవారం 23 ఫిబ్రవరి,2024,పేజీలు 8


## పేపర్ మిల్ కార్మికులకు అండగా నిలబడతాం

● కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి●మిల్లు యాజమాన్యం మెడలు వంచి కార్మికులకు రావలసిన హక్కులను ఇప్పిస్తాం ● కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి

6 లో

## వార్షిక పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే

**ఆసిఫాబాదు ప్రతినిధి,ఫిబ్రవరి 22,సూర్య మేజర్ న్యూస్ :**
10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఎస్. పి. సురేష్ కుమార్ లతో కలిసి జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 28 నుండి మార్చి 19వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 19 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తరువాయి 6లో...





### ఇచ్చిన గడువులోపు అధికారులు
## వందశాతం పన్నులు వసూలు చేయాలి



*- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్*

**నిర్మల్ ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్**
ఇంటిపన్ను వసూలును ఈ నెల 29లోపు వందశాతం పూర్తి చేయాలనీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ పరిధుల్లోని మున్సిపల్ పన్ను వసూలుపై ఆయన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వందశాతం ఇంటి పన్ను వసూలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని నిర్మల్, బైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, వాణిజ్య సముదాయాలు, అలాగే ఇంటిపన్నును వసూలు చేయాలనీ సూచించారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈ నెల 29 వరకు పన్ను చెల్లించని యజమానులకు నోటీసులు జారీచేసి సీజ్ చేయాలని సూచించారు. అనంతరం మున్సిపాలిటీల వారీగా పన్ను వసూలుపై చర్చించారు. ఈ సమావేశంలో నిర్మల్,బైంసా, ఖానాపూర్ కమిషనర్లు సివిఎన్ రాజు, వెంకటేశ్వర్ రావు, మనోహర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

*- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్*

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 22 సూర్య మేజర్ న్యూస్**
గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్. ఆకస్మికంగా తనిఖీ చేశారు.పిల్లల హాజరు శాతంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తరగతి గది కి వెళ్లి పరిశీలించారు.విద్యార్థులను





పాఠ్యాంశాల పై అడిగి తెలుసుకున్నారు .బోధన పై విద్యార్థులతో అన్ని పాఠ్యాంశాల పై మంచి శ్రద్ధ వహించి , ప్రత్యేక తరగతులు నిర్వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకొని , వంటను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కవితా రెడ్డి. ప్రధానోపాధ్యాయుడు దేవదాస్. ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి





**నేరడిగొండ ఫిబ్రవరి 22 సూర్య మేజర్ న్యూస్**

పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొమురం ఈశ్వరి బాయి అన్నారు. మండలంలోని బుగ్గారం గ్రామ గిరిజన గురుకుల బాలికల పాఠశాల,కళాశాలను గురువారం సందర్శించారు. ఈ. సందర్భంగా పాఠశాలలో విద్యార్థినిలకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి ఇంటర్ విద్యార్థులతో ముచ్చటించారు. పరీక్షలు సమీపిస్తున్న వేళ భయం వీడి పరీక్షలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులతో సమావేశమై పరీక్షల సమయం ఆసన్నమవుతున్న సందర్భంగా పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించి ఉత్తీర్ణత శాతం పెంచాలని అన్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను. అలాగే వంట సరుకులను, విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు.. అనంతరం ఉపాధ్యాయ బృందం ఈశ్వరి బాయిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ స్రవంతి, మహేశ్వరి వార్డెన్ అరుణ, ఉపాధ్యాయులు ఉన్నారు

# మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేసిన నిందితున్ని ఉరితీయాలి

**- మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే డిమాండ్**

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 22 సూర్య మేజర్ న్యూస్**



మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బోరపల్లి గ్రామంలో ఉన్న సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసిన నిందితుల్ని అరెస్టు చేసి వెంటనే ఉరిశిక్షపడేలా ఆయనపై కేసు నమోదు చేయాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు,పూలే దంపతులు ఈ దేశ సామాజిక మార్పు కోసం బహుజన కులాల అభ్యున్నతి కోసం, స్త్రీ విద్యా, స్త్రీ సాధికారత కోసం ఆజన్మాంతం కృషిచేసిన మహోన్నత వ్యక్తులని అలాంటి మహనీయులను కించపరిచిన వ్యక్తుల్ని, ఆయన్ని ప్రోత్సహించిన వారిని గుర్తించి ఉరిశిక్షపడేలా సెక్షన్లు విధించి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మాలి సంక్షేమ సంఘం సభ్యులంతా తమ తమ మండలాల్లో ఉన్న పోలీస్ స్టేషన్ లలో కేసు నమోదు చేసి శిక్షించాలని వినతి పత్రాలు ఎస్పైలకు సమర్పించాలని కోరారు. అవసరమైతే ప్రధాన వీధులల్లో ధర్నాలు, రాస్తారోకోలు చేయాలని అన్నారు. ప్రగతి భవన్ పేరును మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవంగా మార్చిన ప్రభుత్వం పూలే దంపతులకు ఇంత అవమానం జరిగినప్పుడు వెంటనే స్పందించి నిందితులను కఠినాతి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో సంఘపరంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాల్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు హిందూ ధర్మానికి వ్యతిరేకంగా ఏ రోజు పనిచేయలేదని కొంతమంది కావాలని పూలే దంపతులను హిందూ వ్యతిరేకంగా చిత్రీకరించి సమాజంలో అలజడులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని జ్యోతిరావు పూలే దంపతులు హిందూ ధర్మంలో ఉన్న మూఢనమ్మకాలు కొన్ని అనాగరిక పద్ధతుల్ని మాత్రమే వారు వ్యతిరేకించారని అందుకోసమే సత్యశోధక సమాజాన్ని స్థాపించి వారు "సార్వజనిక సత్య ధర్మ" పుస్తకాన్ని రాశారని ఆ పుస్తకం చదివితే పూలే ధర్మతుల్ని అర్థం చేసుకోగలుగుతామని అన్నారు. అంతే తప్ప అనాలోచితంగా అలజడులు సృష్టించే ప్రయత్నం చేస్తే పూలే వారసులుగా బహుజన బిడ్డలుగా ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు ఉన్నారు.

# యువకులు విద్య బాట పట్టాలి- ఆజాద్ ఆశయాలని నెరవేర్చాలి

## - ఖానాపూర్‌లో అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి

**ఖానాపూర్,ఫిబ్రవరి22,సూర్య మేజర్ న్యూస్**



ఖానాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద స్వాతంత్ర్య సమర యోధులు భారత తొలి విద్య మంత్రి అబుల్ కలాం ఆజాద్ వర్ధంతిని బుధవారం ఖానాపూర్ నాయకులు నిర్వహించారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం తో పాటు పలువురు నాయకులు ఆజాద్ చిత్ర పటానికి పులా మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమన్నీ ఉద్దేశించి రాజురా సత్యం, షబ్బీర్ పాషా లు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మౌలానా ఆజాద్ లాంటి అనేక స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు అహర్నిశలు కష్టపడితేనే దేశానికి స్వాతంత్ర్యము వచ్చిందని, అలనాటి ఏర్పడిన తొలి కేబినెట్ లో అబుల్ కాలం ఆజాద్ భారత తొలి విద్య మంత్రిగా నిగామితులై ఎన్నో విద్య సంస్కరణలు ప్రవేశ పెట్టారన్నారు. వారి బాట లోనే యువకులు నడిచి విద్య బాట పట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం,ఖానాపూర్ తహసీల్దార్ శివరాజ్, ఏ ఎస్.ఐ మణి రాం,తాజా మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా, టి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పరిమీ సురేష్,కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులు సలీం ఖాన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,సీనియర్ నాయకులు కదర్ల గంగ నర్సయ్య,కాంగ్రెస్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా, సయ్యద్ ఆయుబ్,మీర్జా బేగ్,రియాజ్ ఖాన్, టి ఆర్ ఎస్ మైనార్టీ నాయకులు ఇర్ఫాన్ దానిష్, సయ్యద్ ఫహీం,షఫీ,ఎం ఐ ఎం నాయకులుఅఖీల్,అఫ్సర్,శారునాయకులు పరంకుశం శ్రీనివాస్,శేషాద్రి, ముజీబ్ మైన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సై ను సన్మానించిన**

# పీఏసీఎస్ చైర్మన్ రమేష్

**నేరడిగొండ, ఫిబ్రవరి 22 ,సూర్య మేజర్ న్యూస్**

నేరడిగొండ మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శ్రీకాంత్ ను మండలంలోని కుమారి గ్రామ పిఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్,గురువారం స్థానిక పోలీసు స్టేషన్లో శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల కోసం తప్పనిసరి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.




**ముదిరాజ్ మహాసభ**

# క్యాలెండర్ ఆవిష్కరణ

**గుడిహత్నూర్ ఫిబ్రవరి 21 మేజర్ సూర్య న్యూస్**

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర స్థాయి 2024 క్యాలెండర్ ను గురువారం మండల కేంద్రంలో రుద్ర స్మార్ట్ సిటీ ఆవరణలో ఎంపీ సోయం బాపురావ్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ లతో కలిసి మాజీ ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ ముదిరాజ్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాథోడ్, బాపూరావ్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలెందర్ శివయ్య, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొజ్జ నారాయణ ముదిరాజ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దారవేణి రాము, దార్ల రవి, కోశాధికారి బొజ్జ సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మెన లక్ష్మన్న, దుగ్గిన పోచన్న, గుడిహత్నూర్ మండల అధ్యక్షుడు పాండురంగ్, పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



సూర్య
శుక్రవారం 23 ఫిబ్రవరి , 2024

## సీసీ రోడ్డు పనులు భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జ





**సిరికొండ ఫిబ్రవరి 22 సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జ అన్నారు. గురువారం సిరికొండ మండలంలోని కన్నాపూర్,పోచంపల్లి,రాజంపేట, ముత్యం పెట, రీమ్మ, లచ్చింపూర్,( కె) వాయి పెట్, భీంపూర్, ధర్మసాగర్, రాంనగర్, షకిర్ నాయక్ తాండా, గ్రామాలలో సీసీ రోడ్డు మురికి కాలువల పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి పెద్ద పీఠ వేసి,సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు .కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు ఎంపీపీ పెందుర్ అమృత్ రావ్, జడ్పీటీసీ కుమరం చంద్రకళ, మాజీ సర్పంచులు రఘురాం, అనిల్ కుమార్, గుణవంత్ రావ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, మాధవ్ పటేల్, బషీర్, కోట్నాక్ పాండు, రీమ్మ సార్మేడి అమృత్ రావ్, వివిధ గ్రామాల పటేల్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాది ప్రజా పాలన- మాది ప్రజల ప్రభుత్వం

### బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్. ఆడే గజేందర్

**నేరడిగొండ ఫిబ్రవరి 22 సూర్య మేజర్ న్యూస్,**

మాది ప్రజా పాలన- మాది ప్రజల ప్రభుత్వం బోథ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, ఆడే గజేందర్ అన్నారు. గురువారం మండలంలోని రోల్ మామడ గ్రామస్తుల ఆహ్వాన మేరకు గ్రామానికి వెళ్లడం జరిగింది గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గూడెంలో, ప్రతి తండాలో అభివృద్ధి పనులు చేసే బాధ్యత తాను తీసుకుంటామన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.అనంతరం గ్రామస్తులు పలువురు నాయకులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆడే వసంతరావు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి,బోథ్ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బోథ్ ఎంపీటీసీ లు,షేక్ రజియా బేగం, కురుమే మహేందర్, మాజీ సర్పంచ్ లు మేరాజ్, సాయన్న,గ్రామ పటేల్



యాదవ్, రాందాస్, యాదవ్ మాజీ సర్పంచ్ గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులపై భూ కబ్జా ఆరోపణలు సరైనవి కావు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్:**

బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ ప్రమీలా గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పై చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తె భూమయ్య,జైన శ్రీనివాస్,మడిపెల్లి శంకర్ , బెళ్ల చిన్నయ్య ,కందుల లింగయ్య, గోమాస భీమయ్య లు తెలిపారు. గురువారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి శివారులోని సోమగూడెంలో గల సర్వే నెంబర్ 3 పై కి లోగల 2.75 ఎకరాల భూమిని పట్టే దారు జెగ్గ్య నాయక్ వద్ద 32 మంది వ్యక్తులు ఒక్కొక్కరు 3 గుంటల చొప్పున భూమికొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. అంతే కాకుండా ఈ భూమిని తామంతా తమ పేర్లపై రిజిస్ట్రేషన్ కూడా చేయించు కున్నట్లు వారు తెలిపారు. అంతేకాదు బూమిపై రైతు భంధు కూడా పడుతుందన్నారు. మాజీ సర్పంచ్ ప్రమీలా గౌడ్ వాస్తవాలను తెలుసుకోకుండా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కార్కూరి రామచందర్ ప్రభుత్వ భూమిని కబ్జా ప్లాట్లుగా చేసి అమ్ముతున్నట్లు చేసిన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని వారు స్పష్టం చేశారు. ఈ భూమిలో తాము ఇల్లు కట్టుకుందాం అంటే ప్రమీల గౌడ్ 32 మంది వద్ద పది లక్షల రూపాయలు డిమాండ్ చేసిందని వారు ఆరోపించారు. ఆ డబ్బులు ఇవ్వనందుకే కార్కూరి రామచందర్ పై భూమయ్య లపై తప్పుడు ఆరోపణ చేస్తున్నారని వారు పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ హయాంలోనే 2పై కి సర్వెనెంబర్ లో ప్రభుత్వ భూమి అంతా కబ్జా కు గురైందని వారు తెలిపారు. ఈ కబ్జా భూములకు ప్రమీల గౌడ్ లక్షల రూపాయలు తీసుకొని గ్రామపంచాయతీ ద్వారా ఇంటి నెంబర్లు కూడా ఇప్పించారని వారు తెలిపారు. భూ కబ్జాల చరిత్ర టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఉందని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, భూములు కొన్న పట్టే దారులు పాల్గొన్నారు.




## వాయిపేట్‌లో ఈవీఎం, వివి ప్యాట్ పై అవగాహన



**సిరికొండ ,ఫిబ్రవరి 22 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని వాయిపేట్ గ్రామపంచాయితీ కార్యాలయంలో గురువారం తాసిల్దార్ విజయ్ కుమార్ గ్రామస్తుల కు ఈవిఎం వివిప్యాట్ ల పై అవగాహన కల్పించారు. ఓటు వేసే విధానంను సూచించారు. ఓటు హక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి బాయి గంగారాం గ్రామస్తులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలపై ప్రత్యేక అవగాహన సదస్సు



**తలమడుగు,,ఫిబ్రవరి 22 సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం రోజు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల నిపుణులు రమణ గౌడ్ మరియు అల్లం సాయి కృష్ణ ల ద్వారా 10 వ తరగతి విద్యార్థులకు ఎస్ ఎస్ సి పరీక్షలకు తక్కువ సమయం లో ఎలా సిద్ధం కావాలి,భయాందోళన లకు గురి కాకుండా ఎలా ఉండాలి.కెరీర్ గైడెన్స్ అనగా ఏ కోర్స్ చదివితే ఎలాంటి అవకాశాలు ఉంటాయి.అనే దానిపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పరీక్షా నిపుణులు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించిన నిపుణులకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జి.వెంకట్ రావ్, రాజేందర్, అందరూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో హరితహారం లక్ష్యం ఖరారు

**నిర్మల్ ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్**

హరితహారం కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లాలో ఈ సంవత్సరం 51.48 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించారు. జిల్లాలోని 396 గ్రామ పంచాయతీల పరిధిలో ఒక్కో గ్రామంలో 13 వేల మొక్కలు పెంచనున్నారు. ఈ మేరకు ఉపాధి హామీ పథకం ద్వారా ఆయా గ్రామాల్లోని నర్సరీల్లో అవసరమైన మట్టిని తీసుకురావడంతో పాటు విత్తనాలు, బ్యాగులు సిద్ధం చేశారు.



# పదిలో వంద శాతం ఫలితాలు సాధించాలి

## - కలెక్టర్ రాహుల్ రాజ్

**గుడిహత్నూర్. ఫిబ్రవరి 21 మేజర్ సూర్య న్యూస్**







పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు పదవ తరగతి గదికి వెళ్ళి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు గణితం, భౌతిక రసాయన శాస్త్రం సంబంధించిన ప్రశలను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని దింతో పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చున్నారు ఇప్పటి నుంచే జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకుని చదివితే విజయం సాధించవచ్చున్నారు విద్యార్థుల చదువు సామర్థ్యాలను పరిశీలించి చదువులో వెనుకబడి ఉన్న వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చలన్నారు ప్రతి రోజు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఖచ్చితంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు తర్వాత మధ్యాహ్న భోజనం పరిశీలించారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు కలెక్టర్ వెంట తహసీల్దార్ కవిత రెడ్డి, ఎంఈఓ నారాయణ, హెచ్ ఎం దేవదాసు తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకం

## - ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి - బెల్లంపల్లి డీ ఏ ఓ బి సుధాకర్, తహసిల్దార్ కేవై ప్రసాద్ - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్:**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవడం అనేది ఎంతో కీలకమైనదని, ప్రతి ఒక్కరు ఈ విషయంపై ఆలోచించాలని బెల్లంపల్లి డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి సుధాకర్ అన్నారు. గురువారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'స్వీప్' కార్యక్రమంలో భాగంగా ఓటుపై వివిధ అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఓటుకు సంబంధించిన వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

### అవగాహన కలిగి ఉండాలి.. కల్పించాలి

ప్రతి ఒక్కరూ ఓటు గురించి అవగాహన కలిగి ఉండాలని తమ తోటి వారికి అవగాహన కల్పించాలని తహసిల్దార్ కేవై ప్రసాద్ కోరారు. ఈ విషయంలో విద్యార్థులకు అవగాహన కల్పించడానికి తాము ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. 18 ఏళ్లు నిండిన విద్యార్థులంతా పోటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

### విద్యార్థుల్లో చైతన్యానికి కృషి

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల్లో ఓటు గురించి చైతన్యం కలిగేలా కృషి చేస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగానే కళాశాల విద్యార్థులచే ఓటు గురించి నాటిక కూడా వేయించామని గుర్తు చేశారు. మునుముందు కూడా విద్యార్థుల్లో చైతన్యం పెరిగేలా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# పంజాబ్ రైతులపై హర్యానా పోలీసుల కాల్పులను ఖండించండి

## - కొండుబానేష్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏ ఐ కె ఎస్)

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్:**




ఫిబ్రవరి 20న సాయంత్రం సుమారు 7 గంటల ప్రాంతంలో హర్యానా పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్ట్ అంతక స్వభావంతో అత్యంత కరకషంగా జరిపిన కాల్పులలో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడు శుభ కరన్ సింగ్ మరణించాడు, ఈ నరాంతక దాడిని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. బరితెగించి కాల్పులకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసులను వెంటనే హత్యా నేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తుంది. ఈ కాల్పుల సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని కూడా డిమాండ్ చేస్తుంది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతుల పండించిన పంటకు ఎం.ఎస్పి అంటే రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని రుణ విమోచన చట్టం తీసుకురావాలని విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్తు రంగ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని కౌలు రైతులకు తగిన రక్షణ కల్పించాలని మూడు వ్యవసాయ సాగు చట్టాలను బేసిక్ గా ఉపసంహరించుకోవాలని ఢిల్లీ కేంద్రంగా సాగిన చారిత్రాత్మకమైన రైతాంగ పోరాటం మరణించిన 750 మంది రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని తదితర పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై అమానుషంగా కాల్పులు చేయడం నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్పోరేట్ మతతత్వ విధానాలకు నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అభిప్రాయపడుతుంది. ఢిల్లీ కేంద్రంగా సాగిన రైతాంగ పోరాటం సందర్భంగా మూడు నెలల సాగు చట్టాల ఉపసహరణకు రైతుల పంటలకు ఎం.ఎస్.పి ఇస్తామన్నా నరేంద్ర మోడీ రాతపూర్వక హామీని అమలు చెయ్యని కారణంగా తిరిగి ఉద్యమ బాట పట్టిన రైతుల న్యాయమైన ఈ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి నిర్బంధం ద్వారా అణిచివేత ద్వారా ఉద్యమాన్ని ఆపాలనుకోవడం ఫాసిస్ట్ ఆలోచన తప్ప వేరే కాదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పేర్కొన్నది. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు జరిపిన కాల్పులను ఖండించవలసిందిగా ప్రజలను ప్రజాస్వామిక వాదులను మేధావులను కోరుతున్నాం అని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.





# ఈటెల రాజేందర్‌కు ఘన స్వాగతం పలకిన నాయకులు

**గుడిహత్నూర్: ఫిబ్రవరి 21 మేజర్ సూర్య న్యూస్**

విజయ్ సంకల్ప యాత్రలో భాగంగా గురువారం జిల్లాకు వచ్చిన బీజేపీ నాయకులు హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు కాసేపు నాయకులు మాట్లాడారు అనంతరం ఇంద్రవెల్లి ఉట్నూర్ బయలు దేరారు స్వాగతం పలికిన వారిలో ఎంపీ సోయం బాపురావ్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, జడ్పి చైర్మన్ రాథోడ్ జనార్దన్, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సుహాసిని రెడ్డి,మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు ఆర్యన్ మహారాజ్,సర్దార్ అభినవ్, ముస్తాపురే అశోక్,చాకటి దశరథ్,జాదవ్ రాజేష్ బాబు, తదితరులు ఉన్నారు

# మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా,ఫిబ్రవరి 22,సూర్య మేజర్ న్యూస్**




భైంసా పట్టణం మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ లీకేజీ సమస్యల కారణంగా పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో నీళ్లు అందడం లేదన్నారు. అంతేకాకుండా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బోరుబావి మోటర్లను బాగు చేయించి తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను కోరారు.ఇందులో మున్సిపల్ చైర్మన్ జాబీర్ అహ్మద్,అడిషనల్ కలెక్టర్ అహ్మద్ ఫయాజ్,అధికారులు,పట్టణ కౌన్సిలర్లు ఉన్నారు.

## పలువురిని కలిసి పరామర్శించిన డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు

**నిర్మల్ ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికి అన్నయ్య అల్లోల హన్మంత్ రెడ్డి రెండు రోజుల క్రితం మరణించారు.విషయం తెలుసుకున్న నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గురువారం ఎల్లపల్లిలో వారి స్వగృహంలో ఇంద్రకరణ్ రెడ్డి, వారి సోదరుల కుటుంబాన్ని పరమర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలిపారు.భగవంతుడు వారి కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.

నిర్మల్ కి చెందిన గంగాగౌడ్ కుమారుడు శ్రీనివాస్ గౌడ్ ఈ మధ్య అనారోగ్యం తో మరణించారు విషయం తెలుసుకున్న నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు నిర్మల్‌లోని వారి స్వగృహంలో శ్రీనివాస్ గౌడ్ కుమారుడు రాహుల్ గౌడ్‌ని , వారి కుటుంబాన్ని పరమర్శించారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.శ్రీహరి రావుతో పాటు మామడ మాజీ జెడ్పిటీసి రఫీ,సోమ భీమ్ రెడ్డి ,జీవన్ గౌడ్ ,ఈటల శ్రీనివాస్,పూదరి అరవింద్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 25న సి ఓ ఈ స్క్రీనింగ్ టెస్ట్

**బెల్లంపల్లి టౌన్ ఫిబ్రవరి 22 సూర్య మేజర్ న్యూస్**




తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సి ఓ ఈ.సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలలో వచ్చే విద్యా సంవత్సరానికి ఇంటర్ అడ్మిషన్స్ 4న జరిగిన మొదటి దశ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపి 2వ దశకు ఎంపికైన విద్యార్థులకు ఈనెల 25న ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ సైదులు తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఇప్పటికే 2వ దశకు ఎంపికైన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్సైట్లో పెట్టినట్లు తెలపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

## విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి



**కౌటాల ఫిబ్రవరి 22 సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని బోరంపల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగుడిని వెంటనే ప్రభుత్వం స్పందించి శిక్షించాలని మాలి సంక్షేమ సంఘం తరపున కౌటాల మండలంలోని పూలే చౌక్ వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడం జరిగింది. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులైన వారిని వారి విగ్రహాలను ధ్వంసం చేయడం మాది సంక్షేమ సంఘం తరపున ఖండిస్తున్నామని హెచ్చరించడం జరిగింది మరి రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావు , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదే నాందేవ్ , సెండే నాందేవ్, సెండే ముతేశ్వర్,ఆదే చందు, మోర్లే రాము, మోర్లే పాండురంగ్,మోర్లే రమేష్,బండు,సురేష్, దుర్గం వెంకటేష్, గోవింద్ రావు,నారాయణ, ఎస్సీ ,ఎస్టీ , బీసీ, మైనారిటీ అన్ని కులాలు కలిసి పాల్గొనడం జరిగింది.



## ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలో గల మల్లికార్జున నగర్ లో షార్ట్ సర్క్యూట్ వలన నిరుపేద కుటుంబం అయినా కొమరయ్య ఇల్లు పూర్తిగా దగ్ధం కావడం వలన గురువారం కాంగ్రెస్ నాయకులు వారి ఇంటిని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టి పి సి సి కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, మున్సిపల్ చైర్మన్ జంగం కల, వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్, బింగి శివ కిరణ్, ఒడ్నాల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్ , బత్తుల వేణు, సతీష్, పోగుల లచ్చయ్య, అలుక పొన్నం, మల్లేష్, లు పాల్గొన్నారు.

## శ్రీవీరాంజనేయ స్వామి విగ్రహ దాతలకు సన్మానం



**సోన్, ఫిబ్రవరి 22 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కడ్తాల్ గ్రామంలో గల ఆంజనేయ ఆలయం ఆవరణలో కడ్తాల్ కు చెందిన దుబాయ్ ఎన్ఆర్ఐలు 9 లక్షల సొంత ఖర్చుతో శ్రీ మహా వీరాంజనేయ స్వామి వారి విగ్రహాన్ని నిర్మాణం చేశారు. ఇటీవల ప్రతిష్టాపన జరగగా, భారాస రాష్ట్ర మాజీ కార్యదర్శి వి.సత్యనారాయణ గౌడ్ గురువారం సందర్శించి ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద పూజలు చేశారు .అనంతరం నలభై మంది ఎన్నారైలు విరాళంగా విగ్రహనిర్మాణం చేయడం పట్ల ఎన్నారైలు సాయినాథ్, గంగన్న, నవీన్ లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలకు మరింత ఆధ్యాత్మిక చింతన కలిగించేందుకు వారు చూపిన ఉదారత పట్ల హర్షం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాజీ సభ్యుడు ఫణీంద్రరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాజనర్సయ్య, మంజులాపూర్ పిఏసిఎస్ ఉపాధ్యక్షుడు బర్మ గంగాదాస్, విడిసి చైర్మన్ సర్వేశ్, నాయకులు భీమేష్ గంగన్న ,సాయన్న నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లి ఉమా-శ్రీనివాస్ పెళ్లిరోజు సందర్బంగా సాయి భోజన్

### బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 22 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ప్రకాష్ సైకిల్ స్టోర్ గరేపల్లి ఉమా-శ్రీనివాస్ పెళ్లి రోజు సందర్భంగా వారి సహకారంతో గురువారం మధ్యాహ్నం సాయి భోజన్ అన్నదానం పంచినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు,మానసిక వికలాంగులకు,వృద్ధులకు, అనాథలకు,రోగులకు, పేదవారికి, అన్నార్తులకు అన్నదానం పంచినట్లు పేర్కొంటూ, బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం సేవే లక్ష్యం సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని , మానవసేవే మాధవసేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సేవా ట్రస్ట్ ద్వారా తెలియజేస్తూ. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ ట్రస్ట్ సభ్యులు,సేవకులు మనోహర్ చౌదరి సోలంకి పాల్గొన్నారు.ట్రస్ట్ మేనేజర్- 8106550532ట్రస్ట్ ఫౌండర్స్ 9959269975,9949041595 అన్నదానం చేయలనుకున్నవారు సేవ ట్రస్ట్ వారిని సంప్రదించగలరని తెలియజేస్తున్నాము.



# పేపర్ మిల్ కార్మికులకు అండగా నిలబడతాం

- కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి
- మిల్లు యాజమాన్యం మెడలు వంచి కార్మికులకు రావలసిన హక్కులను ఇప్పిస్తాం
- కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి

**కాగజ్ నగర్, ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్:**



కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లులో పనిచేస్తున్న కార్మికులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, వారి పక్షాన నిలబడి కార్మికులకు రావాల్సిన హక్కులను ఇప్పించేందుకు ప్రత్యేక కృషి చేస్తామని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా గురువారం సాయంత్రం ప్రత్యేక హెలీకాప్టర్‌లో ఆయన కాగజ్ నగర్‌కు చేరుకున్నారు. స్థానిక ప్రజా కార్యాలయంలో సిర్పూర్ పేపర్ మిల్ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేపర్ మిల్ కార్మికులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని, మిల్లు యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కార్మికులకు న్యాయపరంగా



రావాల్సిన హక్కులను ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల ద్వారా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అనేక సార్లు పేపర్ మిల్లు కార్మికుల సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, ఈ నేపథ్యంలో కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి తాను ఇక్కడికి వచ్చినట్లు పేర్కొన్నారు. యాజమాన్యానికి ఢిల్లీకి రప్పించి కార్మిక చట్టాలను అమలు చేసే విధంగా ఒత్తిడి తీసుకువస్తామని కేంద్ర కార్మిక శాఖ మంత్రి సహాయంతో పేపర్ మిల్లు కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని మిల్లు యాజమాన్యంతో మిలాఖత్ అయి కార్మికులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ పేపర్ మిల్లు కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని యాజమాన్యంతో డిమాండ్ చేయడం జరిగిందని, ముఖ్యంగా మిల్లులో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని , జీవో ప్రకారంగా వేతనాలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ విషయంలో కార్మికుల పక్షాన ఉండి పోరాటాలు చేస్తామని, అసెంబ్లీలో ఈ విషయాలను లేవనెత్తి ప్రభుత్వం దృష్టికి కార్మికుల సమస్యలు తీసుకెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో అదిలాబాదు ఎమ్మెల్యే పాయల్ శంకర్, భారతీయ జనతా పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులు, తాలూకాలోని వివిధ మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు, ఎస్ పి ఎం కార్మికులు పాల్గొన్నారు.

## వార్షిక పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి
## జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే

( మొదటి పేజీ తరువాయి )



10వ తరగతి పరీక్షలు మార్చి 18వ తేదీ నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 37 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రానికి సూపరింటెండెంట్, శాఖ అధికారులను నియమించడం జరిగిందని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసే విధంగా పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికంటే ముందే పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని, పరీక్షా కేంద్రాలలో ఫర్నిచర్, నిరంతర విద్యుత్, త్రాగునీరు ఏర్పాట్లతోపాటు వైద్య సిబ్బందిని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విధంగా ఆర్ టి సి అధికారులు బస్సులు నడిపించాలని, ప్రశ్న పత్రాల ను భద్రత ఏర్పాట్ల మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రంలోనికి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విజయవంతం అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అశోక్, ఆర్ డి ఓ లోకేశ్వర్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్, కాగజ్ నగర్ డి.ఎస్.పి. కరుణాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్**

రైతుల పైన రబ్బర్ బుల్లెట్ల తో పోలీసులు కాల్పుల ను వ్యతిరేకిస్తూ రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌక్ లో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా కార్యదర్శి డి, బ్రహ్మానందం మాట్లాడుతూ.. ఖనౌరీ వద్ద శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతులపై రబ్బరు బుల్లెట్ ల తొ పోలీసులు కాల్పులను జరపడన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము అన్నారు.కాల్పుల్లో 23 ఏళ్ల శుభకరన్ అనే యువకున్ని కాల్చిచంపడాన్ని ఐ ఎఫ్ టి యు తీవ్రంగా ఖండిస్తుంది. అని దేశ రాజధాని ఢిల్లీలో రైతాంగం, రోడ్లెక్కి దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తున్నారు,రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరను చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.అందులో భాగంగానే ఖనౌరీ వద్ద రైతులు పాదయాత్ర చేస్తుంటే, నిరసనలు చేస్తున్న యువతను,రైతులను దేశ శత్రువులుగా చిత్రించి, వారిపై రబ్బరు బుల్లెట్ లు కురిపించడంతో శుభకరణ్ అనే యువకుడు మరణించాడు, ఇది అత్యంత ప్రమాదకరమైన ధోరణి,కాల్పులకు అనుమతి నిచ్చిన పోలీస్ అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం,రైతాంగానికి కనీస మద్దతు ధరను చెల్లించాలని, మోడీ ప్రభుత్వం రైతాంగ ఉద్యమంపై సాయుధ దాడిని ప్రారంభించిందని అన్నారు.ఆర్ ఎస్ ఎస్ – బీ జే పీ భారతీయ రైతులను దోపిడీ చేయడానికి కార్పోరేట్,ఎం ఎన్ సీ లు, మరియు విదేశీ శక్తుల ప్రయోజనాలకు సేవచేస్తున్నారు, కార్పోరేట్ అభివృద్ధి లక్ష్యయానికి ఎంతగానో ప్రాధాన్యత నిస్తున్నారని,ఇలాంటి దుర్మార్గాలలో భాగమే యువతను,రైతులను చంపుతున్నారని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ డాక్టర్ స్వామినాథన్ కు భారత రత్న అవార్డు ను ఇవ్వడమంటే ఆ అవార్డ్ చాటున రైతులను,దేశ ప్రజలను నిట్టనిలువునా దగా చేయడమే నని స్పష్టం చేశారు.మోదీ ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక మూడు చట్టాలను రద్దు చస్తున్నామని ప్రకటించిన సందర్భంగా రైతులకు ఇచ్చిన అనేక హామీలను ముఖ్యంగా రైతుల పంటకు కనీస మద్దతు ధర ను,ఇచ్చే విధంగా చట్టం చేస్తామని, తదితర అనేక వాగ్దానాలను అమలు చేస్తామని ,నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, వాటి అమలు కోసమే నేడు దేశ రైతాంగం ఢిల్లీలో ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతుంటే అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తూ, అణిచివేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, రైతుల పైన సాగిస్తున్న పాశావిక చర్యలను మానుకొని రైతులకు క్షమాపణ చెప్పాలని, భారత కార్మిక సంఘాల సమాఖ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రామకృష్ణాపూర్ పట్టణ నాయకులు గజ్జి మల్లేష్, ముత్యాల వెంకటేష్, అప్పారావు, బంగారు నాగరాజు, సత్యం, శివ, సంపంగి నాగరాజు, మల్లయ్య, ఉమ ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ట్రెజరీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మంచిర్యాల,ఫిబ్రవరి 22,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ ట్రెజరీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్–2024ను జిల్లా ఖజానా శాఖ అధికారి జె.రాజేశ్వర్ ఆవిష్కరించారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కోశాధికారి కార్యాలయంలో తెలంగాణ ట్రెజరీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా ముఖ్య కార్యదర్శి దూలం శ్రీధర్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రెజరీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు టి.తిరుమలేశ, బి. పద్మా, జి.సతీష్, ఖజానా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి నుండి మల్లన్న జాతర ప్రారంభం

**.....24న చల్లని అంబళ్ళు ...26న కుస్తీ పోటీలు**

**ముధోల్,ఫిబ్రవరి22,సూర్య, మేజర్ న్యూస్**





ముధోల్ మండలం ఎడ్ బిడ్ గ్రామం లో శ్రీశ్రీశ్రీ మల్లన్న దేవుని జాతర శుక్ర వారం నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ,గ్రామస్తులు గురుతెలిపారు. ఈ జాతర 23వ తేదీనుండి 27వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ నెల 23న రాత్రి శ్రీ మల్లన్న దేవుని కళ్యాణ మహోత్సవం,24న చల్లని అంబళ్ళు,25న దేవుని పల్లకి ఊరేగింపు,26న కుస్తీ పోటీలు,రాత్రి అగ్నిగుండా ప్రవేశం,సుమారు రూ.లక్ష తో కుస్తీ పోటీలు నిర్వహిస్తారు.తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా మహారాష్ట్ర నుండి సైతం మల్లయోధులు తరలివస్తారు.కుస్తీ పోటీల్లో మొదటి విజేతకు 10 వేల నగదు.50 గ్రాముల వెండికడియం,రెండవ విజేతకు 5వేల నగదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.27న అడపడుచుల జాతర, అంబలి కుండా ఇంటికి తేవడంతో జాతర ముగుస్తుంది.ఈ జాతరకు బైంసా నుండి ప్రత్యేక బస్సులు నడుపబడుతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ జాతరకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు.ఈ గ్రామంలో ప్రతి సంవత్సరం దేవుని కళ్యాణం జరిగిన తర్వాత నే గ్రామంలో పెళ్లి కార్యక్రమాలు చేయడం ఆనవాయితిగా వస్తుంది.ఈ జాతర ఉత్సవాలు ఆలయ కమిటీ,గ్రామ పంచాయతీ, గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఎంపీడీవోకు బీజేపీ నాయకుల సన్మానం

**ముధోల్,ఫిబ్రవరి20,సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రమైన ముధోల్‌లోని మండల ప్రజా ప రిషత్ కార్యాలయంలో ఎంపీ డీవో బి.రాములు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. దీంతో గురువారం బీజేపీ మండల అధ్యక్షులు కోరిపోతన్న ఆధ్వ



ర్యంలో నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ప్రవీణ్ దేశాయ్,మాజీ ఉపస ర్పంచ్ దశరథ్, బిజెపి పార్టీ మండల ఇంచార్జ్ తాటివార్ రమేష్,నాయకులు మదన్ మోరే,సపటోళ్ల పోతన్న, సాయి నాథ్, రాజు,భూషణ్, అనిల్ ,పి రాజి ఎల్లయ్య, గంగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సమ్మక్క -సారలమ్మ జాతర

**ముధోల్,22ఫిబ్రవరి,సూర్యమేజర్ న్యూస్**

ముధోల్ ఎడ్ బిడ్ తాండలో గ్రా మం లో సమ్మక్క- సారలమ్మల జాతర గురువారం రెండో రోజు కు చేరుకుంది. దీంతో సమ్మక్క వనం నుండి గద్దెపైకి చేరుకోని భక్తులకు దర్శనమిచ్చారు.అదే విధంగా సమ్మక్క -సారలమ్మ మొక్కులను తీర్చుకొని నిలు వెత్తు బంగారం (బెల్లం) ఓడి బి య్యం,మేకలు, కోళ్లతో బోనాల ను సమర్పించి భక్తులు మొక్కు లను తీర్చుకున్నారు. జాతర ప్రారంభమై రెండు రోజులు కావ డంతో భక్తులు ఆలయానికి అ ధిక సంఖ్యలో రావడంతో ఆల య ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా దేవాదాయ స్థా పకులు రేణుకమ్మ, దేవాలయ ధర్మకర్త జాదవ్ సతీష్ కుమార్ అమ్మవార్లకు పూజలు నిర్వ హించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమ్మక్క సారల మ్మ జాతర కు భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారన్నారు. భక్తులు కోరుకున్న కోరికలను అమ్మవారు తీరుస్తారన్నారు.




# రాబోవు పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**నిర్మల్,ఫిబ్రవరి 22,సూర్య మేజర్ న్యూస్ :**

రాబోవు పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రశాంత వాతావరంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల కోసం 1564 బ్యాలెట్ యూనిట్లు, 1067 కంట్రోల్ యూనిట్లు, 1322 వీవీ ఫ్యాట్ ల మొదటి దశ తనిఖీలు నిర్వహించి పూర్తీ చేయడం జరిగిందని తెలిపారు. జాబితాలను రాజకీయ పార్టీలకు అందజేయడం జరిగిందని అన్నారు. జిల్లాకు అదనంగా కేటాయించబడిన ఈవిఎం తనిఖీలు ఈ నెల 26 నుండి ప్రారంభమవుతాయని, రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావాలని సూచించారు. అలాగే తుది ఓటర్ల జాబితాను ఈ నెల 8 న ప్రచురించడం జరిగిందని, నిర్మల్, ఖానాపూర్, ముధోల్ నియోజకవర్గాలలోని 922 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లుగా 379880 మహిళలు, 353786 పురుషులు, 51 ఇతరులు ఉన్నారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఫామ్ 6 పూరించి ఓటరుగా నమోదు చేసుకోవాలి అన్నారు. ఓటరు జాబితాను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నకిలీ, మరణించిన వంటి ఓటర్లను తొలగించడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర ఓటరు జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జగన్ మోహన్, శ్రావణ్ రెడ్డి, రవి కుమార్, సయ్యద్ హైదర్, గంగ్రత్ రమేష్, సయ్యద్ మజార్, సిరికొండ రమేష్, నూతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ పేకాట రాయుళ్లు

**ఖానాపూర్,22ఫిబ్రవరి,సూర్యమేజర్ న్యూస్**

ఖానాపూర్ మండలంలోని రంగపేట్ , బీర్నంది గ్రామా శివారున కొంత మంది మూడు ముక్కలాట ఆడుతున్నారని సమాచారం రాగ వారి పై రైడ్ చేసి, డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కలాట ఆడుతున్న 9 మంది ని పట్టుకొని వారి వద్ద నుండి రూ. 9200/- లు మరియు 52 మేక ముక్కలు సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఖానాపూర్ ఎస్సై లింబాద్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపినారు.

# శివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే

**లోకేశ్వరం,ఫిబ్రవరి 22,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం ఎడ్దూర్ గ్రామంలో ఇటీవలే నూతనంగా నిర్మించిన శివాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ముధోల్ శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమశివుని ఆశీస్సులతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు,భక్తులు,తదితరులు ఉన్నారు.



## వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

### - ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కుష్బుబు గుప్తా

**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఎ పిఓ కుష్బుబు గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు.గురువారం వాంకిడి మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాల,



పి అచ్ సి వైద్యాశాల బంబారా, క్రీడా ఆసిఫాబాద్ ఆశ్రమ పాఠశాలలను పిఓ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. వర్షాల



నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఎల్లప్పుడూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయాలి

### - రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాసులు

**మంచిర్యాల రూరల్,ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లాలోని గుడిపేట 13వ బెటాలియన్ లో ఎసిటిపిసిఎస్ (స్టైపండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్)ల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు ముఖ్య అతిథిగా హాజరై రామగుండం




పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాసులు ట్రైనింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఎసిటిపిసిఎస్ స్టైపండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్ బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్‌ను ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు. పోలీస్ నోటిఫికేషన్ వెలువడిన అనంతరం పోలీస్ ఉద్యోగ ఉత్తీర్ణత సాధించడం కోసం కొన్ని లక్షల మంది నిరుద్యోగులు అహోరాత్రులు కష్టపడి చదివి ఈవెంట్స్ ప్రాక్టీస్ చేస్తారన్నారు.అందులో కొందరికే ప్రజలకు సేవ చేసే అవకాశం వస్తుందన్నారు.మీరూ అందులో ఉన్నారన్నారు.కనుక ట్రైనీ కానిస్టేబుళ్లుగా ఎంపికైన శిక్షణా కేంద్రానికి తరలి వచ్చిన ట్రైనీ కానిస్టేబుళ్ళ ముందుగా సీపీ అభినందనలు తెలిపారు.సీపీ తన సక్సెస్ స్టోరీని శిక్షకులతో పంచుకున్నారు వాళ్లు కూడా తనలాగా కష్టపడి ఇక్కడే ఆగిపోకుండా ఇంకా ఉన్నతమైన స్థాయికి చేరి తమ యొక్క తల్లిదండ్రుల,గురువుల యొక్క ఆశయాలను నెరవేర్చాలని శిక్షకులలో స్ఫూర్తినింపారు.ఎసిటిపిసిఎస్‌లు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడానికి ప్రయత్నించాలని సీపీ అన్నారు.స్వీయ క్రమశిక్షణను పాటించాలి.నూతనంగా ఎంపికైన అభ్యర్థులు శిక్షణ పూర్తి చేసుకొని పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు.పోలీస్ వృత్తి ఉన్నతమైనదని నిరంతరం ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు.ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసి యూనిట్‌కు మంచి పేరు తీసుకురావాలన్నారు.సమర్థత,వృత్తి నైపుణ్యం,నీతి నిజాయితీతో విధులు నిర్వర్తించాలన్నారు. అనంతరం



కానిస్టేబుల్ శిక్షణకు సంబంధించిన పుస్తకాలను సిపి చేతుల మీదుగా శిక్షకులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్ బాష,మంచిర్యాల ఏ. సి. పి. రత్నపురం ప్రకాష్,అసిస్టెంట్ కమాండెంట్ రఘునాథ్ చౌహాన్,యూనిక్ మెడికల్ డాక్టర్ శ్రీధర్,డానియల్.ఆర్.ఐ లు,ఆర్ఎస్ఐలు ఇతర అధికారులు,సిబ్బంది,శిక్షకులు పాల్గొన్నారు.

## గద్దెకు చేరిన సమ్మక్క.



**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 22, సూర్యా మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి నది ఒడ్డు భక్తజన సంద్రోహంతో ఇసుక వేస్తే రాలనంత జనం మధ్య సమ్మక్కను గద్దెకు చేర్చిన పూజారులు.బుధవారం ప్రారంభమైన సమ్మక్క,సారలమ్మ జాతరలో భాగంగా బుధవారం సార్లమ్మను గద్దెకు చేర్చారు పూజారులు.గురువారం సమ్మక్క గద్దెకు చేర్చడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వాళ్ళ ఆశీస్సుల కోసం బార్లు తీరారు.ఆసియాలోనే రెండవ అతిపెద్ద జాతర తెలంగాణ కుంభమేళగా పిలవబడి మేడారం సమ్మక్క,సారలమ్మ జాతర స్థానిక గోదావరి నది ఒడ్డున అంగరంగ వైభవంగా సాగుతుంది. సమ్మక్క,సారలమ్మ ఆశీస్సులపై మంచిర్యాల పట్టణం నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి భక్తులు మంచిర్యాల గోదావరి సమీపానికి రావడంతో మంచిర్యాల పట్టణం ఒక్కసారిగా ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. భక్తుల అధిక సంఖ్యలో రావడం కాసేపు గంధరగోళం నెలకొంది.పోలీసులు చాకచక్యంతో భక్తులకు నచ్చచెప్పి సమస్యను సద్దుమణిగించారు. వాహనాలు గోదావరి నది నుండి స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ వరకు క్యూ కట్టడంతో ట్రాఫిక్ సమస్య మరి పెట్టడంలో పోలీసులకు కష్టతరంగా మారింది. మాతా శిశు కేంద్రానికి వెళ్లవలసిన అంబులెన్స్ ట్రాఫిక్ లో చిక్కుకోవడం కాసేపు సమస్యగా మారింది.

## రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించిన మంచిర్యాల ఆర్డీవో.

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 22, సూర్యా మేజర్ న్యూస్:**



మంచిర్యాల జిల్లా కేంద్రంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో గురువారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఆర్టీవో రాములు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఎలక్షన్లపై ఆర్డీవో రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎలక్షన్ల విధివిధానాలు పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గడియారం శ్రీహరి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వనదేవతల ఆశీస్సులు అందరిపై ఉండాలి

### - శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ సిసిసి లోని ముక్కిడి పోచమ్మ ను గురువారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధా కుమారి దర్శించుకున్నారు. ముక్కిడి పోచమ్మ ఆలయం వద్ద గల సమ్మక్క దేవతను సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నుండి ఊరేగింపుగా



తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ వనదేవతల ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. సమ్మక్క సారలమ్మ దేవతలు ఉద్యోగులను, పుర ప్రజలు ను, అందరిని చల్లగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా , ఎస్ ఓ టు జి ఎం కె రఘు కుమార్ దంపతులు, డీజీమ్ పర్ పి అరవింద రావు , డీజీమ్ సివిల్ ఆనంద్ కుమార్ , సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్



మురళి మోహన్, డి వై పీఎం సుదర్శన్ , సీనియర్ పి ఓ పి కాంతారావు, సీనియర్ ఐటి ప్రోగ్రామర్, శ్రీనివాస్ , సీఎంఓయ్ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్, ఆలయ పూజారి రమేష్ , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.